# హానీమూన్

ప్రతాప రవిశంకర్
వడలి రాధాకృష్ణ



ఎదురు చూసిన ముహూర్తం రానే వచ్చింది. ఆకాశమంత పందిరి, భూదేవంత అరుగూ లేకపోయినా కళకళలాడుతున్న ఓ కళ్యాణ మండపంలో ఎంతోమంది బంధువులూ, స్నేహితుల ముందు బంగారు రంగులో మెరుస్తున్న నునుపయిన మంగళ మెళ్లో మూడు ముళ్ళూ వేశాడు ఈశ్వర్.

పెళ్ళికూతురు మంగళ సిగ్గుతో మొగ్గలా ముడుచుకుపోయింది. ఈశ్వర్ తన మెళ్ళో మూడు ముళ్ళూ వేస్తున్నప్పుడు అతని వేళ్ళు మెడమీద అటూ ఇటూ కదులుతూంటే ఆమె శరీరంలో విద్యుత్తు ప్రవహించి నట్లనిపించి మరింత సిగ్గు పడింది.

బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న ఈశ్వర్ ఓ ధనవంతుల అమ్మాయిని పెళ్ళిచేసుకోవాల ఎప్పుడూ అనుకోలేదు. డిగ్రీవరకు చదువుకు అందంగా వుండి, నలుగురిలో కలసిపో తనని అర్థం చేసుకుని, తనలో వొదిగిపో సంసారాన్ని స్వర్గమయం చేయగలిగిన అమ్మా యిని చేసుకోవాలనుకున్నాడు. మంగళకు అ

వున్నాయి. కానీ అతనికి తెలియనిది ఒక్కటే. ఆమె తనని అర్థం చేసుకుని తన జీవితాన్ని నందనవనం చేయగలదా?

మొదటి రాత్రి గదిలోకి వెండిపాల గ్లాసుతో, పాలకంటే తెల్లనయిన తెల్లని మల్లెపూవులాంటి చీరతో అడుగుపెట్టింది మంగళ. నవ్వుతున్న కళ్ళతో అధరామృతాన్ని అందుకోమన్నట్టు ఆహ్వానిస్తున్న ఎర్రటి గులాబీ రేకుల్లాంటి పెదవులతో అతడి గుండె గదిలోకి ప్రవేశించింది.

ఈశ్వర్ నిగ్రహించుకోలేకపోయాడు. ఆత్రుతగా ఆమెను దగ్గరకు తీసుకోబోయాడు.

"పాలు... పాలు" అన్నది మంగళ కంగారుగా–

ఆగిపోయి ఆమె చేతిలోని గ్లాసును బల్లమీద పెట్టి "మరిప్పుడో" అన్నాడు చిలిపిగా...

"ముందుపాలు తాగండి... చల్లారిపోతాయి..." అన్నది మంగళ.

"ఆ పాలు కాదు మంగళా... ముందు మన మురిపాలు...సరస సల్లాపాలు. ముందు ఈ వేడి చల్లారాలి. తర్వాత పాలవేడి గురించి ఆలోచిద్దాం.." అన్నాడతను బెడ్ మీద ఆమెను తన ప్రక్కనే కూర్చోబెడుతూ–

"తొలిరేయి ఇద్దరూ ముందు పాలు తాగాలిట" అన్నది మంగళ గుసగుసలాడుతున్నట్టు.

"ఎవరు చెప్పారు?" ఆమె భుజం మీద చిన్నగా నొక్కుతూ అడిగాడు.

"పెద్దలు"

"ఆ పెద్దలు తొలిరేయి ఇద్దరి సరస శృంగారాల గురించి చెప్పలేదా?"

"చెప్పారు" చిన్నగా అన్నది నవ్వుతూ–

"ఏమని?" కుతూహలంగా అడిగాడు.

"మీకు అన్నీ తెలుసునని చెప్పారు" చెప్పింది నవ్వి.

"గడుసుదానివే.. నీకో నిజం చెప్పనా! నీకెవరో అబద్ధం చెప్పారు. నాకూ అంతంతమాత్రంగానే తెలుసు. ఈ విషయంలో నీ సహాయం బాగా అవసరం. సరే... ఇంతకీ లైటు వుంచనా? తియ్యనా?" అన్నాడు ఆమె నడుం మీద చెయ్యివేసి.

తియ్యమన్నది.

అగరువత్తుల పరిమళం మత్తుగా వాళ్ళను చుట్టుకుపోయింది. క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా ఆ మసక వెలుతుర్లో మల్లెలు పరచిన పక్కమీద మల్లె మొగ్గలాంటి మంగళ మీద వాలిపోయాడు ఈశ్వర్.


అలసిపోయిన అతను కొంచెం సేపటికి "పాలు తాగుదామా" అన్నాడు.

"చీర కట్టుకోనివ్వండి" అన్నది మంగళ.

"చీర కట్టుకోకుండా కూడా పాలు తాగవచ్చు" అన్నాడు నవ్వి.

మంగళ సిగ్గుపడి "చాలా రకాల స్వీట్లున్నాయి. తింటారా?" అన్నది.

"నీ పెదవుల తియ్యదనం ముందు ఆ స్వీట్లు ఎందుకూ పనికిరావు"



## పాత ప్రియురాలికి పరామర్శ!

మాధురీదీక్షిత్ రెండో సారి గర్భవతైన విషయం తెలిసిందే! ఇటీవల అమెరికా వెళ్ళినప్పుడు మాధురీని పరామర్శించడానికి వెళ్ళాడు మన 'ఖల్‌నాయక్'. మంచి పుత్రుడికి జన్మనివ్వాలంటూ ఆశీర్వాదం కూడా ఇచ్చాడులెండి. ఇంతవరకూ బాగానే ఉంది. ప్రక్కనున్న డాక్టర్ శ్రీరాం నెనె మాత్రం గుడ్లురుముతూ వీళ్ళిద్దరినీ గమనిస్తుండడం ప్రక్కనున్న వారిని దాటిపోలేదు. నెనెకి గతం గురించి తెలిసి పోయిందన్నది వారి సందేహం.

మంగళ మరింత సిగ్గుపడి అతడికి పాలగ్లాసునిచ్చింది. అతడు సగం తాగి ఆమెకిచ్చాడు.

గ్లాసుపట్టుకుని "ఇంకొకరి ఎంగిలి నేను తాగను" అన్నది.

"నిజమే... అదంతా కొన్ని క్షణాల ముందు వరకు. ఇప్పుడు మనిద్దరం ఒక్కటే – ఒకరిలో ఒకరం కలసిపోయాము. అంటే నువ్వేనేను. నేనే నువ్వు. నా కోరిక కూడా అదే మంగళా. సంసారంలో స్త్రీ పురుషులు ఇద్దరిగా కనపడతారు. నిజానికి వాళ్ళిద్దరూ ఒక్కటే?"

"నాకు అర్థం కాలేదు" అన్నది మంగళ.

"సరే తర్వాత చెబుతాను. ముందు నీకో విషయం చెప్పాలి. ఇలా కూర్చో..." అని ఆమె బెడ్ మధ్యగా కూర్చున్నాక ఆమె ఒడిలో పడుకుని "మంగళా.. మన పెళ్ళయ్యింది కదా.. ఇక మన హనీమూన్ గురించి మాట్లాడుకోవాలి" అన్నాడు చిన్నగా...

"నేనే ఆ విషయం గురించి మీతో చెప్పాలనుకున్నాను. ఈ మత్తులో మరిచిపోయాను. మన హనీమూన్‌కు మానాన్న అన్నీ ఏర్పాట్లు చేశాడు" అన్నది.

"ఏమిటా ఏర్పాట్లు?" అడిగాడు ఆసక్తిగా.

"మనం ఊటీ వెళుతున్నాం" అన్నది సంతోషంగా...

ఈశ్వర్ మవునంగా వుండిపోయాడు.

"మాట్లాడరేం? ఊటీ వెళ్ళడం మీకిష్టం లేదా?" అన్నది అతన్ని కుదుపుతూ...

"మంగళా... ఊటీ వెళ్ళటం నాకిష్టమే.. కానీ అంత కంటే ముందు మనం కొంత మంది ఇళ్ళకు వెళ్ళాలి."

"కొంతమంది ఇళ్ళకా?!" అన్నది ఆశ్చర్యంగా అతని మీదకు వంగి.

"అవును.. కొత్త దంపతులకు ఓ గమ్మత్తయిన క్రేజ్ వుంటుంది. అలాగే ఇప్పుడు మనకూ వుంది. మన పెళ్ళికి వచ్చి వెళుతూ, మా ఇద్దరి మేనమామలూ, బాబాయి ఏం చెప్పారో నీకు తెలుసు కదా... ఈ తతంగం అయిపోగానే మనిద్దరినీ వాళ్ళిళ్ళకు రమ్మని చెప్పారు. అందుకే ముందుగా మనం వాళ్ల ఇళ్ళకు వెళదాం... ఒక్కొక్కరి ఇంట్లో సరిగ్గా ఒక్కరోజు వుందాం. తర్వాత హనీమూన్‌కు ఊటీ వెళదాం" అన్నాడు.

ఈసారి మంగళ మాట్లాడలేదు.

"ఇలా చెయ్యటం నీకిష్టంలేదా?"

"ఇష్టమే... కానీ ముందు ఊటీ వెళదాం.. తర్వాత వాళ్ళ ఇళ్ళకు ఎప్పుడయినా వెళ్ళవచ్చు. ఎందుకంటే మనం కోరుకునే ఏకాంతం వాళ్ళ ఇళ్ళలో మనకు దొరకదు. ఊటీలో కొన్ని

## జీవిత చరిత్ర రాస్తున్న శోభన!



నటి శోభన తన జీవితచరిత్ర రచిస్తోంది. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు కూడా పొందిన శోభన మంచి నర్తకి కూడా. తను రాసుకున్న జీవిత చరిత్రే అయినప్పటికీ రెండోసారి చదువుకుంటుంటే ఎంతో థ్రిల్లింగా ఉంటోందని మురిసిపోతోంది మరి. ఇప్పుడు స్వీయ చరిత్ర రచనలో తలమునకలై ఉంది. అయితే ఈమె జీవిత చరిత్రలో సినీ పరిశ్రమకి చెందిన కొన్ని నిజాలు బహిర్గతమయ్యే అవకాశముందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

రోజులు హాయిగా గడిపి..."

"ప్లీజ్ మంగళా...ఏకాంతం కంటే పెద్దవాళ్ళుగా వాళ్ళ మాటకిచ్చే గౌరవం, ప్రాముఖ్యం, వాళ్ళ కోరిక తీర్చటం ముఖ్యం కదా"

"ఏమో... నా కిష్టం లేదు" అన్నది మంగళ కోపంగా అతని తలను ప్రక్కకు జరిపి బెడ్ మీద ఓ ప్రక్కకు తిరిగి పడుకుంటూ –

రెండు నిమిషాలకు ఈశ్వర్ ఆమె మీదకు వొరిగి "మంగళా... మైడియర్.. ఈ ఒక్కసారికీ నా మాట విను.. జీవితాంతం నీ మాట వింటాను. ఇది మన తొలిరేయి వాగ్దానం. ప్లీజ్ కాదనకు"

ఓ నిముషానికి "ఈ ఒక్కసారికే" అన్నదామె అతడ్ని మీదకు లాక్కుంటూ–

అతనామెకు థాంక్స్ చెప్పటం మరిచి పోయేడు.

❋ ❋ ❋

కొత్త జంటను సాదరంగా ఆహ్వానించారు. ఈశ్వర్ పెద్ద మేనమామ సూర్యనారాయణ – పెళ్ళయిన వెంటనే ముందుగా వాళ్లింటికి వచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచాడు. ఆయన ఓ ప్రభుత్వ కార్యాలయంలో పని చేస్తున్నాడు. ఆయనకు నలుగురు పిల్లలు.

కొత్త ఇల్లు, అంతగా పరిచయం లేని మనుష్యుల మధ్య కొంచెం సిగ్గుగా, బెరుగ్గా వుండిపోయింది మంగళ.

ఇంట్లోవున్న పిల్లల్లో భాస్కరం – ఈశ్వర్‌తోనూ, వాసంతి – మంగళతోనూ ఎక్కువగా మాట్లాడారు.

సూర్యనారాయణ మధ్యాహ్నం వరకు ఇంట్లోనే వుంటానన్నాడు. ఆయన భార్య రాజ్యలక్ష్మి వంటపనిలో వున్నది.

"విశేషాలు చెప్పు ఈశ్వర్" అన్నాడాయన.

ఈశ్వర్ నవ్వి "ముందు నీకో విషయం చెప్పాలి మామయ్యా.. మేం మీ ఇంట్లో ఈ ఒక్కరోజు మాత్రమే వుంటాం.. రేపు పొద్దుటే బయల్దేరి చిన్న మామయ్య ఇంటికి వెళతాం" అన్నాడు.

"ఈ ఒక్కరోజేమిట్రా" అన్నాడాయన.

"అవును మామయ్యా... అందరి ఇళ్ళలో ఒక్కరోజు మాత్రమే వుండదల్చుకున్నాం. అవతల నాకు చాలా పన్లున్నాయి".

"నీ ఇష్టంరా" అన్నాడు సూర్యనారాయణ.

మంగళ వాళ్ళ మాటలను వింటోన్నది.

వంటగదిలో వుండి ఈ మాటలను విన్న రాజ్యలక్ష్మి అక్కడకు వచ్చి "ఈశ్వర్.. మా ఇంట్లో కనీసం రెండు రోజులయినా వుండండి" అన్నది.

"నువ్వు నోర్మూసుకో... వాడికి అవతల పన్లున్నాయట... ఈ సారి నాలుగు రోజులు వుంటారులే" అన్నాడాయన కోపంగా –

ఆమె మొహం చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయింది.

మధ్యాహ్నం భోజనాలయినాయి. మంగళ సరిగా భోజనం చెయ్యలేకపోయింది. కొంత సిగ్గు, మరికొంత ఆమెకు అంతగా ఇష్టంలేని వంటకాలు.

సూర్యనారాయణ ఆఫీసుకు వెళ్ళి సాయంత్రం ఆరు గంటలు దాటుతున్నప్పుడు ఏవో ఫైళ్ళు తీసుకొని వచ్చాడు. మధ్యగదిలో కూర్చుని వాటిని చూడటంలో మునిగి పోయాడు.

ఈశ్వర్, మంగళ ముందు గదిలో కూర్చుని చదరంగం ఆడుతున్నారు. అప్పుడే వాళ్ళకు సూర్యనారాయణ భార్యను పిలవటం విని పించింది.

"పొద్దుటే వాళ్ళు వెళతామంటున్నారు. వాళ్ళకు బట్టలు తీసుకు వస్తాను" అన్నాడా యన భార్యతో –

"నెలాఖరు. డబ్బుల్లేవని అనుకుంటున్నారు కదా... తక్కువరకం బట్టలు పెట్టటం బావుం డదు. ఆలోచించండి" అన్నది రాజ్యలక్ష్మి.

"ఇవన్నీ నాకు తెలుసులే... నోర్మూసుకో... మాట వరసకు నీతో చెప్పాను. నీ సలహా కోసం కాదు"

"మీ ఇష్టం.. నేను కూడా మీతో బజారుకు వస్తాను"

"నువ్వెందుకు నాకూడా...? నేను తెస్తానులే పో అవతలకి" భార్యను చీదరించు కున్నాడు సూర్యనారాయణ.

చదరంగం ఆడుతున్న వాళ్ళకి ఆ మాటలు వినిపించాయి.

కొంతసేపటికి పిల్లలు వచ్చి ఆట చూస్తూ కూర్చున్నారు.

రాత్రి ఏడుగంటలు దాటుతున్నప్పుడు సూర్యనారాయణ బజారుకు వెళ్లాడు.

ఆ రాత్రి భోజనాలయినాక కొత్త జంట పడకలు విడివిడిగానే –

పొద్దుటే ఊరికి బయల్దేరటానికి ముందు ఇద్దరికీ కొత్తబట్టలు పెట్టారు.

వాళ్ల దగ్గిర సెలవు తీసుకుని చిన్న మే మామ ఊరికి బయల్దేరాడు ఈశ్వర్ భార్యతో

❋ ❋ ❋

"మాట వరసకు చెప్పినా ఇప్పుడే పెళ్ళా తీసుకుని వస్తానని అనుకోలేదురా ఈశ్వ అన్నది చిన్నమేనమామ భార్య లక్ష్మీకాంతం.

"అవేం మాటలు... తప్పుకదూ?" అన్నా మేనమామ కనకసుందరం భార్య మాట నొచ్చుకుంటూ–

"నేనన్నదాంట్లో తప్పులేదులే" అన్నా నిర్లక్ష్యంగా...

కనకసుందరం ఏదో పత్తి కంపె క్లర్కుగా ఉద్యోగం చేస్తున్నాడు. ఏవో లుండి రెండు రోజులు సెలవు పెట్టాడు.

కొత్త జంటతో ఆయన నాన్స్టా

మాట్లాడుతూనే వున్నాడు.

వాళ్ళతో కూడా ఈశ్వర్ వాళ్ళింట్లో ఒక్కరోజే వుంటానని చెప్పాడు.

మేనమామ రెండు రోజులు వుండమన్నాడు గానీ ఆమె మాత్రం "వాళ్ళు పన్లు మానుకుని మనింట్లో కూర్చుంటారా? ఇంకోసారి వస్తారులే... ఇప్పుడు వెళ్ళనీ" అన్నది.

ఆయన ఇక మాట్లాడలేదు.

రాత్రి ఏడుగంటల సమయంలో వంటగదిలో వున్న భార్య దగ్గరకు వెళ్ళాడు కనకసుందరం. మధ్యగదిలో కూర్చుని పిల్లలతో మాట్లాడుతున్నారు ఈశ్వర్ - మంగళ.

"ఏమిటీ?" అన్నది లక్ష్మీకాంతం.

"మంగళకీ, ఈశ్వర్‌కీ బట్టలు పెడదాం" అన్నాడాయన.

'బట్టలా? వద్దులే" అన్నదామె.

'అదేమిటీ! కొత్త జంట అభిమానంతో వచ్చారు.

"ఆ... వచ్చారులే... ముందు మనింటికి వచ్చారా? మీ అన్నగారింటికి వెళ్ళి తర్వాతనే మనింటికి వచ్చారు"

"అదికాదు..." అంటూ ఆయన ఏదో చెప్పబోయాడు.

ఆమె వినుగ్గా "వేషాలు వెయ్యొద్దు" అన్నది.

క్షణం తర్వాత ఆయన మళ్ళీ "సరే ఆ విషయం వదిలేద్దాం.. మరీ కొత్త జంటకదా... పిల్లలు పడుకునే గదిలో ఈ రాత్రికి వాళ్ళిద్దరికీ పడక ఏర్పాటు చేద్దాం" అన్నాడు.

అప్పుడామె కోపంగా "ఒక్కరాత్రికి ఈ కొత్త జంట కలిసి పడుకోకపోతే ప్రమాదం లేదులే" అన్నది.

ఆయన మవునాన్ని తోడు చేసుకుని బయటకు వెళ్ళాడు.

లక్ష్మీకాంతం పెద్దగానే మాట్లాడింది కొబట్టి విషయమంతా ఆ ఇద్దరికీ అర్థమయ్యింది.

ఆ రాత్రి వాళ్ళకి వేర్వేరు పడకలే -

తెల్లారి వాళ్ళను బస్సెక్కించటానికి వచ్చాడు కనకసుందరం.

"ఒరేయ్ ఈశ్వర్... ఏమీ అనుకోకు.. మీ అత్తయ్య సంగతి నీకు తెలుసుకదా... ఈ జన్మకు ఇంతే" అన్నాడు బాధగా -

ఆ మాటలను మంగళ కూడా విన్నది.

❋ ❋ ❋



## ఓస్! ఎలుకా అని కొట్టి పారేయకండి

**మూ**షిక వాహనుడు ఊరికే ఎలుకను వాహనంగా ఎంచుకోలేదు. ఈసోపు కథలో బలమైన సింహాన్నే చిట్టెలుక వల కొరికి విడుదల చేసిన సంగతి మనకి తెలుసు. దాని ఘనత అలాంటిది.

ఈ ఆధునిక కాలంలో టెర్రరిస్టులు, తీవ్రవాదుల సమస్యలను ప్రతిదేశం ఎదుర్కోవలసి వస్తోంది. మందు పాతరల బెడద భయంకర రూపం దాలుస్తోంది. ముందుగా వీటిని పట్టి వెలికి తీయడం కొరకరాని సమస్యగా అయింది. తగిన సాధనాలు శిక్షణ పొందిన శునకాలు కొంతవరకు సహాయపడుతున్నాయి. అయినా ఈ రంగంలోని సుశిక్షితులైనవారికి సయితం ప్రమాదం పొంచి ఉంటుంది.

ఆఫ్రికాలో సూడాన్ సోమాలియా మొదలు బురుండి కాంగో వరకు ఈ సమస్య జటిలంగా మారింది. టాంజానియా శాస్త్రజ్ఞులు ఈ విషయంలో కృషిచేసి ఎలుకలకు - అవును ఎలుకలకు శిక్షణ నివ్వడం మొదలుపెట్టారు. 250 ఎలుకలను ఎంపిక చేశారు.

పింక్ రంగు నాసికలతో వాసన చూస్తూ నేలని గోళ్ళతో గోకుతూ ఈ ఎలుకలు ఆ ప్రాంతం అంతా అడుగడుగూ శోధన జరుపుతాయి. అండాకార పేటికల్లో టిఎన్‌టి (పేలుడు పదార్థం) ఉంచి నేల మీద విశాల ప్రాంతంలో చెల్లాచెదురుగా ఉంచుతారు. వాటితోబాటు ఇతరమైనవి కూడా ఉంచుతారు. కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, సిగరెట్టు మొదలైనవి. ఆ ఎలుకలు టిఎన్‌టి పాత్రలని సరిగ్గా ఎంపిక చేయాలి, గుర్తించాలి. వెంటనే దానికి వేరుశనగ పలుకులు, రొట్టె అరటిపళ్ళు కానుకగా ఇస్తారు.

అయితే ఇది అంత సులభం కాదు. ఓపిక, ధ్యేయం కావాలి. లేకపోతే శ్రమ అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. సప్తపదిలాగా ఏడు అంచెల శిక్షణ వుంది. ఒక్కొక్క దశ దాటి ఈ ఎలుకలు పరీక్షలు పాసవ్వాలి. అప్పుడు అవి నిష్ణాతులవుతాయి. ఈసరికి అలాంటివి 22 ఎలుకలు ప్రతిభావంతమయ్యాయి. వాటిని మోజాంబిక్‌కు పంపారు.

ఈ విధమైన శిక్షణకు ఖర్చు తక్కువ. ఎలుకలకు ఈ శిక్షణను ఇచ్చేవారు కేవలం హైస్కూలు చదువు పూర్తి చేసినవారే. వేరే అనుభవం కూడా అక్కరలేదు. **- జమ్మి కోనేటిరావు**

ఉదయం పదిన్నర కావస్తున్నప్పుడు ఈశ్వర్ - మంగళ రిక్షా దిగిలోపలకు వెళ్ళేసరికి అంతా ఇంట్లోనే ఉన్నారు. కొత్త జంటను చూడటంతోనే వాళ్లందరి మొహాల్లో సంతోషం కదలాడింది. పిల్లలిద్దరూ "అన్నయ్యా... వదినా" అంటూ వాళ్ల దగ్గిరకు పరుగుదీశారు ఉత్సాహంగా..

"చాలా సంతోషంరా... మీ కోసమే ఎదురు చూస్తున్నాం" అన్నాడు ఈశ్వర్ బాబాయి రమాపతి.

"అమ్మాయ్ ప్రయాణం బాగా జరిగిందా? మీ ఇద్దరూ ఇలా రావటం మాకెంతో తృప్తిగా వుంది" అన్నది ఈశ్వర్ పిన్ని రేణుక.

నవ్వింది మంగళ చిన్నగా -

"ఒరేయ్ ఈశ్వర్... మధ్యలో ఒక్కరోజు సెలవు పెడితే వరసగా ఐదురోజులు సెలవలు. ఈ ఐదురోజులూ మనం సరదాగా, హాయిగా గడపొచ్చు" అన్నాడు రమాపతి.

"సారీ బాబాయ్... ఇక్కడ ఒక్కరోజు మించి వుండలేము. మా మామయ్యల ఇళ్ళలో కూడా ఒక్కరోజే వున్నాం" చెప్పాడు ఈశ్వర్.

"మీ మామయ్యల విషయం నాకెందుకురా.. ఇక్కడ మాత్రం ఐదురోజులు వుండాల్సిందే.. మీ పెళ్ళయి వచ్చినప్పటి నుంచీ పిల్లలు, మేము మీ కోసం ఎదురు చూస్తున్నాం. పిల్లలు కూడా మీతో సరదాగా గడపాలని ఆశతో వున్నారు.. కాదనకు"

"అవును ఈశ్వర్... మీ బాబాయి చెప్పింది నిజం. కనీసం నాలుగు రోజులయినా మా ఇంట్లో వుండకపోతే అందరం బాధపడతాం" అన్నది రేణుక.

"వదినా... నువ్వయినా అన్నయ్యతో చెప్పు" అన్నారు పిల్లలు మంగళతో -

మంగళ చిరునవ్వుతో ఈశ్వర్‌ని చూసింది. కానీ ఈశ్వర్ సున్నితంగా వాళ్ళ కోరికను తిరస్కరించాడు.

"అదే నీ నిర్ణయమైతే మేమందరం బాధపడతాం" అన్నాడు రమాపతి.

కొంచెం సేపటికి రేణుక కాఫీ కలుపుకు వచ్చింది.

"ఒరేయ్ ఈశ్వర్" ఇక తర్వాత భోజనాలు కార్యక్రమం. నీకు ఇష్టమయిన వంటకాలేవో నాకూ, మీ పిన్నికి తెలుసనుకో... కానీ మా కోడలికి ఇష్టమైనవేవో తెలుసుకుంటే మీ పిన్ని వంటప్రయత్నం చేస్తుంది" అన్నాడు రమాపతి.

రేణుక కూడా అదే అన్నది.

మంగళకు ఇష్టమైనవేవో ఈశ్వర్ చెప్పిన తర్వాత వంట మొదలుపెట్టింది రేణుక.

ఒంటి గంట కావస్తున్నప్పుడు అందరికీ భోజనాలు వడ్డించింది రేణుక. పులిహోర, పాయసం, గారెలు చేసింది. మంగళ మొహమాటపడుతున్నదని కొసరి కొసరి వడ్డించింది.

సాయంత్రం సినిమా ప్రోగ్రాం పెట్టాడు రమాపతి పిల్లల కోరికమీద. వంట పనుందని రేణుక ఇంట్లో వుండిపోయింది.

రిక్షాల్లో అంతా థియేటరుకు వెళ్ళారు. ఈశ్వర్ వద్దన్నా వినకుండా రమాపతి టిక్కెట్లు తీసుకున్నాడు అందరికీ –

"నువ్వు రావడం లేదా?" అడిగాడు ఈశ్వర్ బాబాయిని.

అందుకాయన నవ్వి "లేదురా... నేను మీ పిన్ని సంయుక్తంగా పూర్తి చేయాల్సిన షాపింగ్ పని ఒకటి వుంది. మళ్ళీ సినిమా వదిలే టైముకు వస్తాను" అన్నాడు రమాపతి.

చెప్పినట్లుగానే వచ్చి అందరినీ రిక్షాల్లో ఇంటికి తీసుకువచ్చాడు.

రాత్రి భోజనాలు అవగానే అందరికీ ఐస్‌క్రీములు ఇచ్చింది రేణుక.

తర్వాత రమాపతి – ఈశ్వర్‌కు కొన్న బట్టలను చూపిస్తూ "ఒరేయ్ నీ టేస్టు నాకు తెలుసు. కోడలి బట్టల సెలక్షన్ మీ పిన్నికి వదిలిపెట్టాను" అన్నాడు.

"మంగళా... నువ్వు మంచి రంగుకదా... నీకు ముదురు రంగులు బావుంటాయని ఈ చీర తీసుకున్నాను. బావుందా?" అంటూ చీరను చూపించింది రేణుక.

ఆ చీర మంగళకు బాగా నచ్చింది.

"ఇప్పుడెందుకు బాబాయ్ ఇవన్నీ?" అన్నాడు ఈశ్వర్.

"అలా అనకురా... మా మాట మీద గౌరవంతో, మా మీద అభిమానంతో పెళ్ళవగానే మా ఇంటికి వచ్చారు. మా మాట మీద మీకున్న గౌరవానికి నిదర్శనం. నీ విషయం వదిలెయ్. కానీ అమ్మాయి ముందుగా వాళ్ళ వైపు వాళ్ళింటికి వెళ్లాలని అనకుండా నీ వెంట ఇక్కడకు వచ్చింది. అలాంటి మీ ఇద్దరినీ వూరికే పంపుతామా? బట్టలు పెట్టటమనేది అభిమానానికో, గౌరవానికో కొలబద్ద కాకపోవచ్చు. కానీ ఇదొక వేడుక లేక సంప్రదాయం. ఇలాంటివన్నీ స్వల్పమయిన విషయాలే అయినా మనసుకు కొండంత తృప్తినిచ్చేవి ఇవేరా. కాదనకు"

ఈశ్వర్ మాట్లాడలేదు.

ఆ రాత్రి పిల్లల్ని వంటగదిలో పడుకోమని ఆ చిన్న గదిలోనే ఈశ్వర్‌కీ, మంగళకీ పడక ఏర్పాటు చేశారు. అగరొత్తులు వెలిగించింది రేణుక. బజారునించి తెచ్చిన మల్లెపూల చెండును మంగళ తల్లో పెట్టి నవ్వి "ఇక పడుకోండి... ఇప్పటికే చాలా టైమ్ వేస్టయ్యింది. గుడ్‌నైట్" అన్నది.

సిగ్గుపడింది మంగళ.

తలుపుకు గడియపెట్టి ఈశ్వర్ పక్కన పడుకుని ఏదో మాట్లాడబోయింది మంగళ.

"ఇప్పటికే రెండు రాత్రుల ఎడబాటు. తర్వాత మాట్లాడుకుందాం" అంటూ మంగళను దగ్గరకు తీసుకున్నాడు ఈశ్వర్. పన్నెండు గంటలు దాటుతున్నప్పుడు ఏమీ మాట్లాడుకోకుండానే నిద్రలోకి జారిపోయారు.

తెల్లవారగానే ఈశ్వర్ ప్రయాణపు ఏర్పాట్లలో వుండిపోయాడు.

మంగళ కాఫీ తాగుతోంది మధ్య గదిలో పేపర్ చూస్తూ –

"ఒరేయ్... కనీసం ఈ ఒక్క రోజయినా వుండండిరా... సరదాగా అలా తిరిగొద్దాం..." అని బతిమిలాడుతున్నాడు రమాపతి.

"మా అందరి మాట విను ఈశ్వర్... అసలు మీరు వున్నట్టుగానే లేదు" అంటున్నది రేణుక.

"అన్నయ్యా... ప్లీజ్... ఈ ఒక్కరోజు" అన్నారు పిల్లలు.

"బాబాయ్ మిమ్మల్ని బాధపెడుతున్నందుకు క్షమించండి. ఇప్పటికి వదిలెయ్యండి. ఈసారి మీ మాట వింటాను" అన్నాడు ఈశ్వర్.

మంగళ – ఈశ్వర్‌ని రమ్మని చేత్తో సైగ చేసింది.

"చూశారా... మీ మాట కాదనలేక నేనెక్కడ ఒప్పుకుంటానో అని మీ కోడలు పిలుస్తోంది" అంటూ భార్య దగ్గరకు వచ్చి "ఏమిటీ?" అని అడిగాడు ఈశ్వర్.

"ఇక్కడ మనం మీ ఇష్టంవచ్చినన్ని రోజులు వుందాం" అన్నది మంగళ నవ్వుతూ పెద్దగానే – ఈశ్వర్ ఆశ్చర్యపడి తర్వాత కళ్ళతోనే భార్యకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

పిన్ని, బాబాయ్, పిల్లలూ సంతోషంతో చప్పట్లుకొడుతున్నారు.

**సత్య మంగళం**

అడవి దొంగ వీరప్పన్
అంతమయ్యాడు
ఇది సత్యం
ఇది మంగళకరం
ఇక సత్యమంగళంలో
నిత్య శుభమంగళం



– తాజీ ప్రసాద్

